# "కన్నె పాటలు"

- శ్రీ రాయప్రోలు సుబ్బారావు

## ఆడుబిడ్డ

తొలిజాము నను లేచి - పలుతోమవే తల్లి
నీ నోట ముత్యాలు నిక్షేపమై మెరయు

జలమాడవే పసుపు నలుగుతో మెలయించి
తనువు చిగురాకువలె తరుణమై రమణించు

ఉతికి మడిచిన చీర - అతికినట్లుండవలె
నింపాదిగా సవరింపవే కుచ్చెళ్ళు

పిండెపై పచ్చాకు పొంది పొందని చాయ
సవరింపవే పమిట - సతుల చక్కనిచాలు

మగువకు వదనంబు మంగళ స్థానంబు
దిద్దవే తిలకంబు దృష్టిదోషము తొలగ

ఆడు బిడ్డల నడక వేడుకట భూదేవి
కడుగు వంకరయైన తడబడును సతివరుస

కనులు కామేశ్వరీ కళ్యాణ చక్రములు
త్రిప్పవే సవ్యముగ, దివ్యముగ భవ్యముగ

వ్రాయవే మన సత్యభామ సౌభాగ్యమును
రూపు రేకలు దిద్దుకోవచ్చు నిత్యమును

చదవవే భారతసావిత్రి మనసుంచి
కులశీల వృత్తములు తెలియనగు తేటగా

శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు "కన్నె పాటలు" అని ఒక అద్భుతమయిన గేయ రచన చేసారు. అందులోని పాటలు ఒకటొకటిగా మీ ముందుకు తీసుకుని రావాలి అని ఈ చిరు ప్రయత్నం.

ఎక్కడయినా తప్పులు ఉంటే సరిదిద్దమని కోరుతూ, ఈ పాటలు ఇక్కడ ప్రచురించటానికి అభ్యంతరాలు ఉన్నచో తప్పక తెలియచెయ్యమని విన్నపము. ఇలా ప్రచురించటం వల్ల కలిగిన అసౌకర్యానికి క్షమాపణలతో ఈ ప్రతి ఇక్కడి నుంచి తొలగించబడుతుంది అని విన్నవించుకుంటున్నాను.

వీటి కాపీ రైటు సంగతి నాకు తెలియదు, కానీ మన తెలుగు వారందరికీ, అడుగడుగునా అద్భుతమయిన రచనా సౌందర్యం ఉట్టిపడుతూన్న ఈ అచ్చ తెనుగు పాటలు చేరువ అవ్వాలి అనే ఉద్దేశ్యంతో మొదలుపెట్టిన ఈ చిరు ప్రయత్నానికి మీ వంటి సహృదయుల నుంచి సహకారం ఉంటుంది అని ఆశిస్తూ

భవదీయుడు

వంశీ

Keywords: SrI rAyaprOlu subbarAo gAri rachanalu, rAyaprOlu subba rAo, telugu lO kanne pATalu, telugu lO pATalu, aaDabiDDa, aaDubiDDa, pinde paccAku, pasupu nalugu, rUpu rEkhalu